
సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
గురువారం, ఆగస్టు 15, 2024
డిజిటల్



# ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి?



- డాక్టర్లు వైద్యం బాగానే చేస్తున్నారా?
- వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి తనిఖీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరుపై ఆరా తీసిన కలెక్టర్

తెలంగాణ ప్రభ, (వేములవాడ) : ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి? డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగానే చేస్తున్నారా? అంటూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా వైద్య చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరు పై ఆరా తీశారు. బుధవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆస్పత్రిలోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగాలను, ల్యాబ్, ఐపి వార్డు, ఫార్మసీ, పిడియాట్రిక్ వార్డు, ఐసీయూ, ఎంఐసీయూ విభాగాలను పరిశీలించి, ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది జ్వరంతో వస్తున్నారు? ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు? అనే వివరాలను ఆసుపత్రి పర్యవేక్షకులు డా. పెంచలయ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐపి వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆసుపత్రిలో సేవలు ఎలా ఉన్నాయి అనే వివరాలను ఆరా తీశారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఆసుపత్రికి వచ్చిన ఎన్ని రోజులు అవుతుంది అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు, డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ల్యాబ్, కంటి పరీక్షలు, దంత వైద్య, డీ.ఈ.ఐ.సీ విభాగాలను తనిఖీ చేశారు. ఉత్తమ వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోరారు. తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు, పర్యవేక్షకులు డా. పెంచలయ్య, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్ చారీ, డాక్టర్ దీప్తి, డాక్టర్ అనిల్, తదితరులు ఉన్నారు.



## పెంచలయ్యకు ఉత్తమ పురస్కారం

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పురస్కారానికి డాక్టర్ పంతగాని పెంచలయ్య ఎంపికయ్యారు. సర్జన్‌గా రికార్డు స్థాయిలో ఆపరేషన్లు చేసి ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం డీసీహెచ్‌ఎస్‌గా సేవలందిస్తూ వేములవాడ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ పంతగాని పెంచలయ్య జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ పెంచలయ్య పురస్కారాన్ని అందుకోనున్నారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను నిత్యం పరిశీలించాలి
- స్వచ్ఛదనం.. పచ్చదనం నిరంతర ప్రక్రియ



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ప్రజారోగ్యంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం.. పచ్చదనం తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం మాట్లాడారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ నిర్ధారణకు వైద్య ఆసుపత్రిలో రక్త పరీక్షలు ఎక్కువ సంఖ్యలో చేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎవరికైతే దవాఖాన సేవలు అవసరమవుతాయో వారికే అందించాలని పేర్కొన్నారు. రోగులు అందరూ హాస్పిటల్లో ఉండాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు ఈ విషయంలో ప్రైవేట్ ఆస్పత్రులపై నిఘా ఉంచాలని అవసరమైన కేసులను మాత్రమే అడ్మిట్ అయ్యేలా చూడాలని, అనవసరంగా రక్తం ఎక్కించడం ఇతర మెడిసిన్లు ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు.

డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను పరిశీలించాలని నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారింట్లో అందరికీ రక్తం పరీక్షలు చేయించి అవసరమైన వైద్యం అందించాలని ఆదేశించారు. గురుకుల విద్యాలయాలు హాస్టల్స్ ను జిల్లా అధికారులు సందర్శించాలని అక్కడ దోమల నియంత్రణకు ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించాలని పిల్లలు ప్రతిరోజు టిఫిన్, భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలని, నిల్వ ఉన్న ఆహారం తీసుకోవద్దని వారికి వివరించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా, అలాగే ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమాలను కొనసాగించాలని ఆదేశించారు. ఇటీవల కార్యక్రమం విజయవంతం కృషిచేసిన అధికారుల అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం రానున్న నెలల్లో నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మొక్కలకు జియో ట్యాంగింగ్ చేసి సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు పరిశుభ్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ దవఖానల్లో రోగులకు సంఖ్య కనుగుణంగా బెడ్ల సంఖ్య పెంచాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ వీర బుచ్చయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీబేగ్, అన్వేష్, డీఎంహెచ్ఓ వసంతరావు, డీసీహెచ్ఎస్ పెంచలయ్య, డీఈఓ రమేష్ కుమార్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమంతు

తెలంగాణ ప్రభ (కోటగిరి) : కోటగిరి ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుంకిని గ్రామానికి చెందిన గాయక్వాడ్ హనుమంతును నియమస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వు కేటాయించడంతో హనుమంతుకు పదవి వరించింది. కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా కొనసాగుతున్నారు. త్వరలో పలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అని తెలంగాణ ప్రభ పాత్రికేయునితో తెలిపారు.

## కేరళ వరద బాధితులకు నిధి సేకరణ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు సహాయ నిధి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల కేరళ రాష్ట్రంలో వైనాడ్ ప్రాంతంలో అధిక వర్షాలు కారణంగా కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది చనిపోయారు. వేలాది మంది నిరాశ్రయులు అయరు. అక్కడున్న ప్రజలకు తినటానికి తిండి లేక ఉండటానికి ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తోచినంత సహాయం చేయడానికి అందరూ ముందుకు రావాలాని దుకాణ సముదాయ యజమానులకు వ్యాపారవేతలకు గవర్నమెంట్ ఆఫీసర్లకు కోరారు.

అక్కడ ఉన్న ప్రజలను కాపాడటానికి ఆర్మీ జవాన్లు చేసిన సహాయం ప్రజలు చరిత్రలో మరువలేని ఘటనని కొనియాడారు. వరద బాధితులకు సహాయనిది సేకరించి పంపాలని రాష్ట్ర పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వ్యాపారస్తులు ప్రజల సహకారంతో కేరళ వరద బాధితులకు సహాయం వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యాపారస్తులు ఉద్యోగులు వారికి తోచినంత నగదు సాయం చేశారని వారికి సీపీఐ కోటగిరి మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నిధి సేకరణ చేసిన డబ్బులను రాష్ట్ర కమిటీకి పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు నల్ల గంగాధర్, గుడాల రాములు, రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో బుధవారం నాడు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారి గుంతం కృష్ణ మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు వారి చదువు కోసం తన వంతు సాయంగా అందించడం జరిగిందని ఆయన అన్నారు అంతేగాకుండా స్కూల్ విద్యార్థులకు పైబెల్టు కూడా అతి తొందర్లోనే అందజేస్తానని ఆయన తెలిపారు తాను కు తోచినంత సహాయంగా విద్యార్థులకు ఎల్లప్పుడూ అందజేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట ప్రవీణ్ ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు వాలంటరీ టీచర్స్ లావణ్య ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేస్తున్న ఏర్పాట్లను సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఏఎస్పీ చంద్రయ్య, డీపీఆర్ఓ శ్రీధర్ కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరించే స్థలం, స్టేజీ, వీఐపీ, మీడియా, ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్టాల్స్ కోసం సిద్ధం చేసిన నిర్మాణాలు పరిశీలించి, పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం వాహనాల పార్కింగ్ ఏరియా, మైక్ సిస్టమ్, జనరేటర్, అలంకరణ పనులను పరిశీలించారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల తహసిల్దార్ షరీఫ్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రెండో రోజుకు న్యాయవాదుల దీక్షలు

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ న్యాయవాదులు చేపట్టిన దీక్షలు బుధవారం రెండవ రోజు చేరుకున్నాయి. దీక్షలను సీనియర్ న్యాయవాదులు ఉమాశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు ఇచ్చే ఆదేశాలను గౌరవించాల్సిన పోలీసులు బాధ్యత విస్మరించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయవాదులు అడుగుతున్న స్పష్టమైన డిమాండ్లపై స్పందించాలని అన్నారు. దీక్షలు పలు న్యాయవాదులు కూర్చున్నారు.






## సహకార సంఘ దుకాణ సముదాయాలు ప్రారంభం

తెలంగాణ ప్రభ (కోటగిరి) : పోతంగల్ మండల కేంద్రంలో  నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన  సహకార సంఘ దుకాణ సముదాయాలను విశాల సాహకార సంఘ అధ్యక్షులు శాంతిశ్వర్ పటేల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోటగిరి సహకార సంఘం చైర్మన్ కూచి సిద్ధు, మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్, సాయిబాబా, దిగంబర్ పటేల్, లక్ష్మణ్ సీఈఓ భరత్, సహకార సంఘం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రకుంట చెరువును పరిశీలన

తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ , మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విదంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు.



# బాల్యంలో డయాబెటిస్ సమస్యలు



డాక్టర్ కందేపి రాణీప్రసాద్



అభం శుభం తెలియని అమాయక అందమైన బాల్యం భగవంతుడిచ్చిన అమూల్యమైన అపూర్వమైన వరం అని భావించేవారంతా. ఇంట్లో పసిబిడ్డ పోరాడుతుంటే ఇంటిల్లి పాదీ తో పాటు వీధి వీధంగా పండగ చేసుకునేది. ఒక ఇంట్లో పసిబిడ్డ జన్మిస్తే అందరి చేతుల్లో ఆ బిడ్డడే తిరుగాడేవాడు. ఇళ్ళలో తాతలు నాయనమ్మలతో పాటు ఉమ్మడి కుటుంబాలలో ప్రకృతి మధ్య బాల్యం అందంగా గడిచేది. ఈ నాడు బాల్యం ఇంట్లో ఒంటరితనాలతోనూ, స్కూళ్ళలో వేధింపుల తోనూ, ఆడబిడ్డలయితే మానవమృగాల వేటలకు బలవుతూనో కష్టాల ఊబిలో ఇరుక్కుపోయి ఉన్నది. ఆర్థిక స్థోమత తక్కువగా ఉన్న వారిలో బాలలను గనుల్లోనూ, ఇటుక బట్టీల్లోనూ, రసాయన పరిశ్రమల్లోనూ, బావుల తవ్వకాల్లోనూ పని చేయిస్తూ ప్రమదాలకు కారణమవుతున్నారు. ఎన్నో కష్టాల మధ్య బాల్యం బారంగా బతుకీడుస్తున్నది.

ప్రపంచ వ్యాప్తంగా బాలల దినోత్సవం జరుపుకోవటనికి ఐక్యరాజ్యసమితి నవంబరు 20వ తేదిని నిర్ణయించింది. 1954వ సంవత్సరం నుంచి ఐక్యరాజ్య సమితి నిర్ణయం ప్రకారం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడానికి, పరస్పర అవగాహనను పెంచు కోవడానికి ఐక్యరాజ్య సమితి ఈ బాలల దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించడం కోసం చిల్డ్రన్స్ డే నిర్వహించాలని తొలుత ప్రారంభించినప్పటికీ ఇప్పుడైతే ఎన్నో కొత్త రకాల సమస్యలను ఇందులో చేర్చవచ్చు. శారీరకంగా, మానసికంగా బలహీనులైన బాలల మీద అందరూ పైత్తనం చెలాయించేవాళ్ళు. విసుగులో కోపంలో కొట్టే తల్లి దండ్రులు, స్కూళ్ళలో గొడ్డును బాదినట్లు బాదే టీచర్లు, ఊపిరాడకుండా. టైం టేబుళ్ళు తయారుచేసి చదువు, చదువు అంటూ హింసించే స్కూళ్ళ యాజమాన్యాలు, జ్వరాలు, అనారోగ్యాలు పట్టించుకోకుండా తమ లాభాలు మాత్రమే చూసుకునే హాస్టళ్ళు, నెలల పాపల్నైనా వదలని వికృత చేష్టల స్కూళ్ళ సిబ్బంది, కాలుష్యాలు, కల్తీల ఆహారంలో ఏర్పడే అనారోగ్య సమస్యలు, తల్లిదండ్రుల టెన్షన్ల తొ పుట్టుక తోనే వచ్చే లోపాలు, సమస్యలతో బాల్యం ముళ్ళ కిరీటం తో సతమతమవుతున్నది.

లేత బుగ్గల గులాబీ రంగు పాప కోసం ఇంటిల్లిపాది ఎదురు చూసే క్షణాలు పోయి, పుట్టగానే చెత్త కుండీల్లోనో, ముళ్ళ చెట్లులోనో విసిరేసే సంఘటనలు చూస్తున్నాం. కొత్తగా పెళ్ళయిన మహిళ కడుపుతుందనే వార్త వినాలని కుటుంబమంతాం ఉవ్విళ్ళూరేది. అమ్మా నాన్నలు కూడా లేకుండా ఎక్కడో ఉద్యోగాలు చేస్తున్న జంట కొత్త పాప రాక కోసం ప్లాన్ వేసుకుంటూ భయపడుతున్నారు. ఎలా పెంచాలి అని యూట్యూబుల్లో సెర్చ్ చేస్తున్నారు తప్ప ఇంట్లోని పెద్దవాళ్ళ సలహాలను పాటించటం లేదు అందుకేనేమో పిల్లలు కూడా 'అమ్మ కడుపులోకి రావడానికి ఇష్ట పడటం లేదు. స్వత: సిద్ధంగా రావాల్సిన , పుట్టాల్సిన పిల్లలు టెస్టిట్యూబ్ ల ద్వారా సరోగసీ ద్వారా తల్లి ఒడిని చేరుతున్నారు. అలా వచ్చిన పిల్లలు సైతం ఏదో విధంగా పెరిగిపోతే చాలనుకునే తల్లి దండ్రులు ఎక్కువగా కనిపిస్తున్నారు. కెరీర్ మీద, డబ్బుల మీద ఉన్న ధ్యాస పిల్లల పెంపకం మీద కనిపించటం లేదు. మూడేళ్ళు ఉద్యోగం మానేస్తే వచ్చే నష్టాల విస్ట్ రాసుకుంటున్నారు కానీ అమభవించే ఆనంద క్షణాలకు విలువ ఇవ్వటం లేదు. పిల్లల కష్టాలు తల్లి గర్భంలో నుండే మొదలవుతున్నాయి.

పిల్లలు పుట్టిన తర్వాత వచ్చే సమస్యల్ని రూపు మాపదానికి బాలల దినోత్సవాలు ఏర్పాటు చేశారు. వాక్సిన్లు లేని కాలంలో బాలారిష్టాలు దాటి పిల్లలు బతికి బట్టు కట్టడమే సమస్యగా ఉండేది. రక్తమీనతలు, పౌష్టికాహార లోపాల వంటి సమస్యలు వాక్సిన్లు లేని ప్రాణంతక వ్యాధులకు తోడుగా అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఉండేది. బాల్య వివాహాలు వంటివి బాలికలకు ఉన్న పెద్ద సమస్యలా నాడు, నేడు సమాజం మారి ఎంతో శాస్త్ర ప్రగతిని సాధించి భయానక వ్యాధుల్ని పారద్రోలి సైన్సును మన ముంగిట్లో కట్వేసిన సమయంలోనూ ఎన్నో సమస్యలతో సతమవుతున్నాం. అధిక సంతానం వద్దు అని ప్రచారాలు చేసిన కాలం నుంచి వీధి వీధికీ ఇన్ ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పడిన కాలంలోకి వచ్చాం. పాత సమస్యల్ని దాటి కొత్త సమస్యల పద్మ వ్యూహంలో అడుగుపెట్టాం.

ఈనాడు, చర్చిచవలసిన విషయం ఏంటంటే పిల్లలు బయట ప్రపంచంలో అడుగు పెట్టడానికి అనువైన పరిస్థితుల్ని కల్పించాలి. అందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సమాజం వారిని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాల్సిన అత్యవసర పరిస్థితి గురించి మాట్లాడుకోవాలి. పిల్లలు పుట్టాలంటే ఎలాంటి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలో తప్పనిసరిగా తల్లి దండ్రులు తెలుసుకునేలా చేయటం కూడా బాలల దినోత్సవ సమస్యే.



అధిక శారీరక శ్రమ లేకపోవడం, మానసిక వత్తిడి ఎక్కువ కావడం, ఆహారం కోసం హోటళ్ళను ఆశ్రయించడం వంటి అనేన సమస్యల కారణంగా ప్రతి ఒక్కరూ 'డయాబెటిస్' పాలబడుతున్నారు. ఈ సమస్య పిల్లలనూ వదలడం లేదు. పుట్టుకతోనే డయాబెటిస్ సమస్య ఉండి, జీవితాంతం నరక యాతన అనుభవిస్తున్న బాల్యం శాతం తక్కువేమి కాదు. ఆడి పాడాల్సిన వయసులో ఇన్సులిన్ ఇంజక్షన్లు తీసుకుంటూ బళ్ళకు, హాస్టళ్ళకు వెళుతున్న బాల్యం భవిష్యత్తు, గురించి ఆలోచించాల్సిన సమయమిది. పైకి ఏ మాత్రం నెప్పి కలిగించకుండా లోపల్లోపలల అవయవాల్ని కొరుక్కు తినేస్తుంది డయాబెటిస్.

1991వ సంవత్సరం నుండి నవంబరు 14వ తెదీని "ప్రపంచ డయాబెటిస్ డే" గా జరుపుకోవాలని "వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్" మరియు "ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్" సంస్థలు సంయుక్తంగా నిర్ణయం చేశాయి. ప్రపంచవ్యాప్తంగా షుగర్ వ్యాధిగ్రస్తుల శాతం అధికంగా పెరుగుతున్నందున WHO ఇలా నిర్ణయించింది. ఈ 'డయాబెటిస్ డే' జరుపుకోవడానికి ప్రపంచంలోని 160 దేశాలు మరియు డయాబెటిస్ ఫెడరేషన్ సంస్థలు 230 కలిసి సంతకం చేశాయి. ఇందులో టైప్–1 డయాబెటిస్, టైప్–2 డయాబెటిస్ అని రెండు రకాల వ్యాధులున్నాయి. టైప్–2 వ్యాధి నివారించగలిగినది. టైప్–1 వ్యాధి నివారించ లేనిది కేవలం కంట్రోల్ లో పెట్టగలం.

డయాబెటిస్ రావదానికి గల కారణాలు, కారకాలు, అందులో ఉండే రిస్క్ ఫాక్టర్స్, మరియు ఈ వ్యాధి మిగతా. అవయవాలపై చేసే దాడి గురించిన విషయాలు అందరూ చర్చించుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనికి గాను ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ముందుకు వస్తున్నది WHO. పోయిన సంవత్సరం ఏర్పాటు చేసిన "యాక్సెస్ టు డయాబెటిస్ కేర్" అనే నినాదం ఈ సంవత్సరమూ మరియు వచ్చే సంవత్సరమూ ఉపయోగిస్తారు. "అవర్ ప్యూచర్ డయాబెటిస్ ఎడ్యుకేషన్ అండ్ ప్రివెన్షన్, ఉమెన్ అండి డయాబెటిస్, ఐస్ ఆన్ డయాబెటిస్, గో బ్లూ ఫర్ బ్రేక్ ఫాస్ట్, హెల్దీ ఈటింగ్ వంటి" నినాదాల తో డయాబెటిస్ అవగాహనను ప్రజల్లో కల్పిస్తున్నారు.

పిల్లల్లో ఊబకాయులు పెరగడం కారణంగా డయాబెటిస్ సమస్య తలెత్తుతున్నది. ఆటపాటలు వ్యాయామాలు లేని బాల్యంలో డయాబెటిని వంటి ప్రమాద జబ్బులు సైతం వారిని వెంటాడుతున్నాయి. జంక్ ఫుడ్, అనారోగ్య ఆహారాలను తీసుకోవడం వలన వ్యాధిగ్రస్తుల శాతం పెరుగుతున్నది. టివి, కంప్యూటర్లు, వీడియోలతో ఉన్నచోటనే కదలికలు లేకుండా కూర్చుని ఉండడం వల్ల జువైనల్ డయాబెటిస్ బారిన పడుతున్నారు. టైప్–1 ఉయాబెటిస్ వలన క్లోమగ్రంధి ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల వ్యాధిగ్రస్తులవుతారు. ఇప్పుడు 'పిల్లల్లో డయాబెటిస్' అనే సమస్య అత్యవసరంగా చరించుకోవాల్సిన అంశం. సామాజిక, శారీరక కారణులను కనిపెట్టి నివారించకపోతే భవిష్యత్ బాల్యం డయాబెటిస్ నోట్లో పడి నలిగిపోతుంది.